## కోల్‌కతాపై ముంబై విజయం




మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

30.3.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 339 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా జనం కోసం జనతా..

ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# అమెరికాలో నో కింగ్స్




## దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున నిరసనలు.. ఆందోళనలు

- వీధుల్లోకి 80 లక్షల మంది పౌరులు
- ట్రంప్ నిరంకుశ విధానాలపై ఆగ్రహం
- ఆర్థిక సంక్షోభం, ఇమిగ్రేషన్, ఇరాన్‌పై యుద్ధానికి వ్యతిరేకంగా నిరసనలు
- పట్టణాల నుంచి గ్రామాల వరకు ర్యాలీలు
- న్యూయార్క్, లాస్ ఏంజెలిస్, ఫిలడెల్ఫియా, చికాగోల్లో శాంతియుత ప్రదర్శనలు
- ఫ్లోరిడాలో ఘర్షణలు టియర్ గ్యాస్ ప్రయోగం
- ట్రంప్ 2.0లో మూడో దశ ఉద్యమం
- ఐరోపా దేశాల్లోనూ ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు

04

# ఏ కష్టమొచ్చినా కలిసికట్టుగా ఎదుర్కొందాం



- సవాళ్లను అధిగమించేందుకు పౌరులంతా ఏకం కావాలి
- వదంతులకు దూరంగా ఉండండి
- అవి దేశానికి పెద్ద హాని కలిగిస్తాయి
- పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా అప్రమత్తత అవసరం
- ఈ పరిస్థితిని రాజకీయాలకు వాడుకోవద్దు
- కోవిడు ఎదుర్కొన్నట్టే ఈ సంక్షోభాన్ని కూడా అధిగమిద్దాం
- మన్ కీ బాత్ లో ప్రధాని మోడీ

04

# అక్రమ మైనింగ్‌పై దద్దరిల్లిన శాసనసభ

## 3 గంటలు మాటల యుద్ధం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్
- హౌస్ కమిటీ వేయాలని విపక్షం
- ససేమిరా అని పాలకపక్షం
- పోడియం వద్ద బీఆర్ఎస్ సభ్యుల నిరసన
- పద్దులను చించి విసిరేసిన సభ్యులు
- రెండ్రోజుల పాటు సభనుంచి సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటన

**జనతా న్యూస్, హైదరాబాద్ :** అక్రమ మైనింగ్పై హౌస్ కమిటీ వేయాలన్న డిమాండ్తో బీఆర్ఎస్ శాసనసభ్యులు ఆందోళన చేపట్టిశాసనసభను స్తంభింపజే యడం... వారిని వారించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో బీఆర్ఎస్ సభ్యులను రెండురోజులపాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ సస్పెండ్ చేయడం... వంటి సంఘటనలతో సభలో ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం

మిగతా 2 లో



## హౌస్ కమిటీతో బ్లాక్మెయిల్ రాజకీయాలు

- పొంగులేటి రాజీనామా చేయరు గాక చేయరు
- దళితులను మోసం చేసిన పార్టీ ఏదో ప్రజలందరికీ తెలుసు
- ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. మంత్రాలకు చింతకాయలు రాలవు
- దళితులను అణచివేసే ప్రయత్నాలు మానుకోకుంటే పతనం తప్పదు
- శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



# ప్రజల సంపదను కాపాడేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధం

- గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం
- పొంగులేటిని బర్తరఫ్ చేసేంత వరకు వదలం: కేటీఆర్
- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన
- కాంగ్రెస్ సర్కార్ 19 భారీ కుంభకోణాలు
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ

రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఎలాంటి త్యాగాలు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. పోరాడి సాధించుకు న్న తెలంగాణ సంపదను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుంటే అడ్డుకట్టవేసి కాపాడుకునేబాధ్యత ప్రజలపై, ప్రతిపక్షంపై ఉందని గుర్తుచేశారు. అక్రమ మైనింగ్తో వేల కోట్లుదోపిడీ చేస్తున్న మంత్రి పొంగులేటిని తక్షణం పదవి నుంచి భర్తరఫ్ చేయ డంతో పాటు హౌస్ కమిటీ వేసి విచారించేంతవరకు రేవంత్ రెడ్డి సర్కార్ను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిం చారు.

03

# విచారణకు నేను సిద్ధం మీరు సిద్ధమా?

- పొంగులేటితో రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం
- మీ భూ ఆక్రమణలు ఆధారాలతో బయటపెడతా: హరీష్ రావు



# మంత్రులకేనా నిధులు.. ఎమ్మెల్యేలకు ఇవ్వరా?

- అందర్నీ సమదృష్టితో చూడాలి
- ప్రభుత్వం అంటే మంత్రులు, ముఖ్యమంత్రే కాదు
- శాసనసభలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి శాసనసభ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం శాసనసభలో పద్దులపై ఆయన మాట్లాడుతూ స్వపక్షంపైనే తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వం అంటే మంత్రులు, ముఖ్యమంత్రే కాదని, ఎమ్మెల్యేలు అంతా కలిస్తేనే ప్రభుత్వం అని చెప్పారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడంలేదని ఆరోపించారు.





# మీ హౌస్ కమిటీలు ఏమయ్యాయి?

## నిర్వీర్యం చేసి వదిలారు

- ఏ అంశం మీద విచారణ చేపట్టకుండా కమిటీలను అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు
- మీ తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

03

# కౌశిక్‌రెడ్డికి షాక్

- ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని అసెంబ్లీ తీర్మానం..
- సభాపతి ఆమోదం

04



# క్షమించండి నాడు న్యాయం చేయలేకపోయా

- ప్రభుత్వం ఏజెన్సీలకు కొమ్ముకాస్తూ 5 లక్షల మందికి అన్యాయం చేస్తోంది
- ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాలో కల్వకుంట్ల కవిత
- కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్

04





# విద్యార్థులు మత్తు వీడి క్రీడల్లో రాణించాలి

## దిశగా ప్రజా ప్రతినిధులు వారిని చైతన్యపరచాలి

## రవీంద్ర భారతి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** నేటి సమాజంలో విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టిపెడితే ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపుని చ్చారు. మత్తు వీడి క్రీడల్లో రాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా ప్రజా ప్రతినిధులంతా బాధ్యతగా విద్యార్థుల దృష్టిని క్రీడల వైపు మళ్లించాలని, వారిని చైతన్యపరచాలని సూచించారు. ఆదివారం రవీంద్ర భారతిలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముక్య అతిధిగా పాల్గొన్నారు. తెలంగాణ శాసన సభ, శాసన మండలి సభ్యుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక వికాసానికి అద్భుతంగా దోహదపడతాయని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలతో తీరిక లేకుండా నాయకులు ఉంటారని, కానీ మనిషి అన్నాక కొంత కళాపోషణ ఉండాలని వ్యాఖ్యానించారు. "తమలో ఉన్న ప్రతిభను చాలా మంది ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు మరిచిపోయారు. విద్యార్థులు మత్తు వైపు పోతున్నా రు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారు. యూనివ ర్సిటీలలో కొందరు విద్యార్థులు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమ యంలో ఎంఎల్ఏలు, ఎంఎల్సీలకు క్రీడా పోటీలు నిర్వహించే వారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఈ సంప్రదాయాన్ని కొనసాగించలేదు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలల్లో ప్రజా ప్రతినిధులు తమలోని ప్రతిభను తెరపైకి తెచ్చారు. ఎంఎల్డీలు, ఎంఎల్సీల క్రీడలు రాష్ట్రంలోని 50 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తి నిస్తాయి. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. బాక్సింగ్ ప్రపంచ చాంపియన్గా నిలిచిన నిఖత్ జరీను డీఎస్పీ జాబ్ ఇచ్చాం.. క్రికెట్ సిరాజ్కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం.. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని క్రీడా పాలసీని తీసుకొచ్చాం. గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్ను రూ.700 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం" అని సీఎం రేవంత్ తెలిపారు. కొందరు ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు క్రీడలను క రీడా రాజకీయం చేసి బహిష్కరించారని గుర్తు చేశారు. వారు వచ్చే ఏడాది అయినా వారు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులో, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు



# అక్రమ మైనింగ్‌పై దద్దరిల్లిన శాసనసభ

మొదటి పేజీ తరువాయి

శాసనసభ సమావేశాలు పరస్పర ఆరోపణలు, వాగ్వివాదా లకు దారితీసింది, సభ ప్రారంభంలో మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ అమరవీరుల స్థూపం నుంచి ప్రదర్శనగా సభలోకి వచ్చిన బీఆర్ఎస్ శాసనసభ్యులు పట్టు సడలించకుండా సభావ్యవహారాలను, చర్చలను అడ్డుకు న్నారు. స్పీకర్ పోడియం ముందుకు దూసుకువెళ్లి పద్దుల పత్రాలను చింపి విసిరేశారు. ఆ కాగితాలు సభలో చెల్లాచెదురు గా పడ్డాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, శాసనసభలో బీఆర్ఎస్ పక్ష నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ముందు వరుసలో నిలవగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోడియం దగ్గర పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ చప్పట్లు కొడుతూ సభకు అంతరాయం కలిగించారు. పద్దులపై చర్చకు అడ్డుపడ్డా రు. అక్రమమైనింగ్ వ్యవహారంలో ఆధారాలున్న నేపథ్యంలో రాఘవ కన్స్ట్రక్షన్ వ్యవస్థాపకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భర్తరఫ్ చేయాలనీ, సభా సంఘం వేసి విచారణ జరపాలని నినాదాలు చేశారు. సుమారు మూడుగంటల పాటు సభ బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో దద్దరిల్లింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్రెడ్డి జోక్యం చేసుకుని సభాసంప్రదాయాలను పాటించి చర్చలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అక్రమమైనింగ్ వ్యవహారంలో సీబీసీఐడీకి ఆదేశించిన నేపథ్యంలో హౌస్ కమిటీ



ఎందుకని ప్రశ్నించారు. హౌస్ కమిటీ పేరుతో మంత్రి పొంగులేటిని బ్లాక్మెయిల్ చేసి ధరణి పేరుతో అక్రమంగా స్వాధీనంచేసుకున్న భూము లను తమపేర్లపై బదలాయించుకునేందుకు బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నదని మండిపడ్డారు. సీఎం బెదిరింపులకు తలొగ్గని బీఆర్ఎస్ తమ ఆందోళనలకు మరింత ఉధృతం చేసింది. నినాదాలు మరింత గట్టిగా చేసి హౌస్ కమిటీ వేయాల్సిందేనని సభ్యులు పట్టుబట్టారు. అవినీతి మంత్రి పొంగులేటిని రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని కేటీఆర్ పెద్దపెట్టున నినాదం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల డిమాండ్లకు స్పందించని ప్రభుత్వం బీఆర్ఎస్ సభ్యుల ను సస్పెండ్ చేసేందుకు నిర్ణయించిం ది. మంత్రి శ్రీధర్ బాబు రూల్స్ బుక్ చదివి సభ్యులను ఎస్పెండ్ చేయాలని స్పీకర్కు ప్రతిపాదన చేశారు. ఆ మేరకు స్పీకర్ బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు రూలింగ్ ఇచ్చారు. వెంటనే మార్షల్స్ రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ సభ్యులను సభనుంచి బయటకు తరలించారు. వారు నినాదాలు చేస్తూ సభనుంచి బయటకు వచ్చి నేరుగా బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయానికి చేరుకున్నారు. సస్పెండ్ అయిన బీఆర్ ఎస్ సభ్యుల్లో కేటీ రామారావు, హరీష్ రావు, అనిల్ జాదవ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, పద్మారావు గౌడ్, చింతా ప్రభాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ సంజయ్, తలసాని శ్రీనివాసయాదవ్, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, కేపీ వివేకానంద్ ఉన్నారు.

# హౌస్ కమిటీతో బ్లాక్మెయిల్ రాజకీయాలు

## పొంగులేటి రాజీనామా చేయరు గాక చేయరు

## దళితులను మోసం చేసిన పార్టీ ఏదో ప్రజలందరికీ తెలుసు

## ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. మంత్రాలకు చింతకాయలు రాలవు

## దళితులను అణచివేసే ప్రయత్నాలు మానుకోకుంటే పతనం తప్పదు

## శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** చట్టాలను, సాంప్రదాయాలను, విలువలను పాటించలేని వ్యక్తులకు ప్రజా ప్రతినిధులుగా కొనసాగే అర్హత లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. చట్ట సభలో సభ్యుల గౌరవానికి భంగం కలిగించిన ప్రతిపక్ష సభ్యుడు పాడికౌశిక్ రెడ్డి, ఆయనకు వెన్నుదన్నుగా నిలిచి ఆందోళనతో సభను స్తంభింపజేస్తున్న మిగతా సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్ష్యా, సభా నాయక ఎడిగా చెబుతున్నా.. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని కోరారు. చేయిదాటిపోతున్న ఇలాంటి పరిస్థితులను ఇలాగే వదిలేస్తే సభలో కత్తిపోట్లు, ముష్టి యుద్ధాలు తప్పవని హెచ్చరించారు. సీనియర్ సభ్యుడు కడియం శ్రీహరి రాజకీయంగా కేసీఆర్తో సమానమైన నేత అని, ఆయనకు సభలో అవమానం తగునా? అని ప్రశ్నించారు. చేయని తప్పుకు మా ప్రభుత్వంలో ఓ మంత్రిని పట్టుకుని రాజీనామా చేయించాలనడం అర్ధమహితమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలను పాటించని కేసీఆర్పై చర్యలు తీసుకోవాలని, 'దమ్ముంటే, ఇంట్లో పడు కున్న కేసీఆర్ తో రాజీనామా చేయించండి' అంటూ సవాల్ చేశారు. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. 'మంత్రాలకు చింతకాయలు రాలవు' అంటూ హెచ్చరించారు. నిబద్ధతతో సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్న మంత్రి పొంగులేటి రాజీనామా చెయ్యరు గాక చెయ్యరు.. అంటూ సీఎం రేవంత్ సభలో స్పష్టం చేశారు. ఇలాగే సభను అడ్డుకుంటే ప్రతిపక్ష సభ్యులపై సభాపతి తనకున్న అధికారాలతో కఠిన చర్యలు తీసుకోవాలని శాసనసభలో సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఆదాయాన్ని పెంచి పేదలకు పంచాలనే విధానంతో ముందుకు వెళుతున్నాం. సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతున్నాం. రాఘవ కన్స్ట్రక్షన్ విషయంలో 2025లో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసును తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు హౌస్ కమిటీలు వేసి బ్లాక్ మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించి రాజకీయ లబ్ది పొందారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ది పొందాలని మేం చూడలేదు. అందుకే పదేళ్లనుంచి ఇప్పటి వరకు జరిగిన ఖనిజ సంపద దోపిడీ, అక్రమ మైనింగ్పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం" అని సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### దళితుల రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్నారు

తెలంగాణ వస్తే తొలి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ, ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించాక అధికారం కోసం ఆయన ఇచ్చిన మాట తప్పారు. దళితులకు పరిపాలన చేయరాదని, తానే సమస్యలను పరిష్కరిస్తానని అవమానించి కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవిని బర్తరఫ్ చేశారు. 2018లో దళితులలో కొప్పుల ఈశ్వర్ ఒక్కరికే మంత్రి వర్గంలో చోటిచ్చారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా దళితుడైన భట్టి విక్రమార్క గారిని నియమిస్తే... ఆయన్ను తొలగించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని దళితుడు ప్రతిపక్షనాయకుడిగా ఉంటే ఓర్వలేకపోయారు. ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క సభలో బడ్జెట్ ప్రవేశపెడితే వారిని అవమానించే లా మాట్లాడుతు న్నారు" అంటూ సీఎం రేవంత్రెడ్డి సభలో ధ్వజమెత్తారు.

### దళితుడిని మైక్ అడగాల్సి వస్తుందనే..

"భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, సీతక్క వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, రామచంద్ర నాయక్, వేముల వీరేశం, అద్దంకి దయాకర్.. ఇలా చెప్పుకుంటే పోతే ఎంతోమంది దళితులకు మా ప్రభుత్వంలో పదవులు కల్పించాం. వాళ్ల టీమ్ హరీష్ రావు, కేటీ రామారావు, దయాకర్ రావు, వినోద్ రావు. ఇదీ వాళ్ల టీమ్కు మా టీమ్కు ఉన్న తేడా. దళితులకు చిన్నచూపు చేసే కేసీఆర్కు కనువిప్పు కలిగి చేతులు కట్టుకుని నిలబడాలని మిమ్మల్ని స్పీకర్గా నియమించికున్నాం అధ్యక్షా.. దళితుడిని మైక్ అడగాల్సి వస్తుందని కేసీఆర్ సభకు రావడంలేదు. అంటూ బీఆర్ఎస్పై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

### భట్టి సమర్థుడు.. ఆయనపై విమర్శలు అజ్ఞానానికి నిదర్శనం

"ఉప ముఖ్యమంత్రి, మిత్రుడు భట్టి విక్రమార్క అపారమైన విజ్ఞాన వంతుడు. చదువులో, లోతైన జ్ఞానంలో ఆయన నిష్ణాతులు. గత బీఆర్ఎస్ పాలకులందరికంటే అత్యంత తెలివైన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది భట్టి విక్రమార్క మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో భట్టి సీఎల్పీ నాయకుడిగా ఉ న్నప్పుడు, ఆయన మేధస్సును చూసి అప్పటి పాలకులు భయపడ్డారు. ఎక్కడ వారి తప్పులను ఎండగడతారో, ఎక్కడ ప్రజలకు వా స్తవాలు తెలిసిపోతాయో.. అన్న భయంతో ఆయన స్థాయిని తగ్గించేలా ప్రవర్తించారు. కానీ భట్టి ఎక్కడా వెనకడుగు వేయలేదు. అసెంబ్లీలో గొంతు నొక్కాలని చూస్తే, ఆయన ప్రజల్లోకి వెళ్లారు. ఎండను సైతం లెక్కచేయకుండా వేలకిలోమీటర్లమేర'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర చేపట్టారు. నేడు రాష్ట్రంలో 'ప్రజా పాలన' సాకారం కావడానికి భట్టి విక్రమార్క చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటం, పద్ద శ్రమ వెలకట్టలేని వి. నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్ర జల సంక్షేమం కోసం భట్టి విక్రమార్క అత్యుత్తమ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. దాన్ని చూసి ఓర్వలేక, అంశాల వారీగా చర్చించే దమ్ము లేక ప్రతిపక్షాలు ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం అత్యంత హేయమైన చర్య. ఇది ఏమాత్రం సబబు కాదు. భట్టి లాంటి సమర్థుడిపై చేసే విమర్శలు వారి అజ్ఞానానికి నిదర్శనం. తెలంగాణ అభివృద్ధి పథంలో భట్టి విక్రమార్క పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది. సమర్థులైన నాయకులను గౌరవించడం నేర్చుకోకపోతే ప్రతిపక్షాలకు కాలమే సమాధానం చెబుతుంది" అని సీఎం రేవంత్ రెడ్డి సభలో కీలక వ్యాఖ్యలు చేశారు.

### విచారించి దోషులను శిక్షించే బాధ్యత ప్రభుత్వానిదే

"మీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నా సీబీసీఐడీ అధికారులకు అందిం చండి. హరీష్ రావు, కేటీఆర్, ఇతర సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా.. ఇతర పార్టీల సభ్యులు కూడా తెలంగాణ ఖనిజనసంపద దోపిడీకి సంబంధించి సమా చారం అధికారులకు ఇవ్వండి. సంపూర్ణంగా విచారణ చేసి దోషులను శిక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. హౌస్ కమిటీ వేసినా నివేదికను మళ్లీ ఏదో ఒక ప్రభుత్వ విచారణ సంస్థకు ఇవ్వాల్సిందే. అందుకే మేం నేరుగా సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం. సీబీసీఐడీపై నమ్మకం లేకపోతే సీబీఐకి విచారణ అప్పగించాలా చెప్పండి. బ్లాక్ మెయిల్ చేయడానికే వారు హౌస్ కమిటీ కోరుతున్నారు. ఇక్కడ మీ పప్పులు ఉడకవు" అంటూ సీఎం రేవంత్ ఈ సందర్భంగా ప్రతిపక్షసభ్యులను ఉద్దేశించి హెచ్చరించారు.

# గోదావరి పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు

## ఆలయాల అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేయాలి

## ఘాట్ల నిర్మాణాలకు సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేయాలి

## గోదావరి పుష్కరాల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** వచ్చే ఏడాది జూన్లో జరిగే గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికను రూపొందించి, అందుకనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దే శం చేశారు. గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం శాసనసభ ఆవరణలోని సమావేశ మందిరంలో ఉ న్నతస్థాయి సమీక్షనిర్వహించారు. పుష్కరాలకోసం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఆలయాలు, పుష్కరఘాట్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉ పసంఘం, ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు. 2027 సంవత్సరం జూన్ మాసంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, జరగనున్నాయని, ఈలోపు పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో ఆయన చర్చించారు. అందుకోసం రూపొందించిన ప్రణాళికలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాటిపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇంజనీర్లతో సాంకేతిక (టెక్నికల్) కమిటీని నియమించాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్రస్థా యిలో పర్యటించి వచ్చే 15 లేదా 20 రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను రూపొందించి



మంత్రివర్గ ఉప సంఘానికి పంపిం చాలని, ఉప సంఘం ఆమోదించిన తర్వాత గోదావరి పుష్కరాల సమగ్ర ప్రణాళికపై మంత్రిమండలి తుదినిర్ణయం తీసుకుం టుందని సీఎం రేవంత్ చెప్పారు. పుష్కరాల కోసం శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాల యాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల నిర్మాణం, విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించేభక్తులు, పర్యాటకులకు ఇబ్బందులు రాకుండా ప్రాంతాల మధ్య కనెక్టివిటీ సరిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాను ఈ సందర్భంగా అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి ఇందుకు సంబం ధించి పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంపదను కాపాడేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధం

**గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం**

**పొంగులేటిని బర్తరఫ్ చేసేంత వరకు వదలం: కేటీఆర్**

**గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన**

**కాంగ్రెస్ సర్కార్ 19 భారీ కుంభకోణాలు**

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ**




**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఎలాంటి త్యాగాలు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్పష్టం చేశారు. పోరాడి సాధించుకు న్న తెలంగాణ సంపదను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుంటే అడ్డుకట్టవేసి కాపాడుకునేబాధ్యత ప్రజలపై, ప్రతిపక్షంపై ఉందని గుర్తుచేశారు. అక్రమ మైనింగ్తో వేల కోట్లుదోపిడీ చేస్తున్న మంత్రి పొంగులేటిని తక్షణం పదవి నుంచి భర్తరఫ్ చేయ డంతో పాటు హౌస్ కమిటీ వేసి విచారించేంతవరకు రేవంత్ రెడ్డి సర్కార్ను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిం చారు. అక్రమ మైనింగ్ పై హౌస్కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్థూపం దగ్గర బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆదివారం ధర్నాచేశారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో రెండవ స్థానంలో ఉన్న మంత్రి పొంగులేటి కుంభకోణాలను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. రేవంత్రెడ్డి అక్రమాలతో పాటు పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారంపై రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు ఫిర్యాదు చేయనున్నట్లు కేటీర్ హెచ్చరించారు. మంత్రికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్ అవినీతి కుంభకోణాలను సభలో హరీష్ రావు ఆధారాలతో నిరూపించినా హౌస్కమిటీ ఎందుకు వేయడంలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అవినీతి కూపంలో ఉన్నరాఘవ కన్ స్ట్రక్షన్ సంస్థకు కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అప్పగించడంలోనూ అవినీతి ఉందని ఆరోపించారు.

### మంత్రికి నోటీసులిస్తే జైలు తప్పదు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా కేసులు, కమీషన్లతో కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. తప్పు చేయకపోతే ప్రభు త్వానికి భయం ఎందుకని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి కుటుంబ సంస్థపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. చట్టప్రకారం మంత్రి కి నోటీసులిస్తే సంవత్సరం జైలు శిక్ష పడాల్సి ఉంటు ందని గుర్తు చేశారు. మైనింగ్ శాఖ మంత్రి అక్రమాన్ని కేవలం రూ.4 లక్షల వ్యవహారంగా చూపడం సిగ్గుచేటని రేవంత్ రెడ్డిని విమర్శించారు. రాఘవ కన్ స్ట్రక్షన్ పై అధికారుల దాడిలో ఒకే రోజులో రూ.32 లక్షల విలువైన అక్రమాలు బయటపడిన నేపథ్యం లో, రెండున్నరేళ్లలో జరిగిన అవినీతి పరిమాణాన్ని అంచనా వేయవచ్చని పేర్కొన్నారు. కోకాపేటలో భాగ్యలక్ష్మి మైనింగ్ కంపెనీ సీఎం బంధువులకు చెందినదని ఆరోపించారు. ప్రభుత్వం మైనింగ్ రెవెన్యూ పెరిగిందని చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవంగా రావాల్సిన రూ.1700-1800 కోట్లలో కేవలం రూ.900 కోట్లు మాత్రమే వస్తున్నాయని, మిగిలిన నిధులు ఎక్కడికి వెళు తున్నాయో వివరించా ల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని చెప్పారు. .ఈ స్కాంలో బీజేపీ సభ్యుల ప్రవర్తన కూడా గమనిం చాల్సిన అంశమని కేటీఆర్ ఆరోపించారు.

### మెట్రో ఆస్తులను తక్కువగా చూపుతున్న ప్రభుత్వం

హైదరాబాద్ మెట్రో అంశంపై రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలో అనేక సందేహాలున్నాయని తెలిపారు. మెట్రోకు చెందిన రూ.22 వేల కోట్ల ఆస్తిని రూ.15 వేల కోట్లకు కొనుగోలు చేశామని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని చెప్పారు. .మెట్రో కోసం ఇచ్చిన 280 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని, అది కేవలం లీజుకు ఇచ్చిందని వివరించారు. ఆ భూమిపై ఎల్ అండ్ టీ నిర్మాణాలు చేసి, ఆ తర్వాత ప్రభుత్వా నికి తిరిగి అప్పగించే ఒప్పందాలున్నాయని కేటీఆర్ తెలిపారు. ఈ వ్యవహారం పెద్ద భూ దందా స్కెచ్గా కనిపిస్తోందని మండిపడ్డారు. 280 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడమే అసలు లక్ష్యమని ఆరోపించారు. ఇందులో ప్రజల ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు.

# విచారణకు నేను సిద్ధం మీరు సిద్ధమా?

**పొంగులేటితో రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం**

**మీ భూ ఆక్రమణలు ఆధారాలతో బయటపెడతా: హరీష్ రావు**




**హైదరాబాద్ :** అవినీతి, అక్రమాల కూపంలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆబద్దాలతో అందలమెక్కించేందుకురేవంత్ రెడ్డి చేస్తున్న కపట రాజకీయాలకు కాలం చెల్లిందని బీఆర్ఎస్ శాసన సభా పక్ష ఉపనేత హరీష్ రావు ధ్వజమెత్తారు. భూకుంభకో ణాలు, రియలెసేట్ దందాలు, మైనింగ్ మాఫియాకు కాంగ్రెస్ అడ్రసుగా నిలిచిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పొంగులేటి భూ కుంభకోణాలను త్వరలో ఆధారాలతో బహిర్గతం చేయనున్నట్లు హెచ్చరించారు. నాకుంటుంబసభ్యులపై నీ చెంచా గాళ్ళలో చేయించిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం, నీకుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలకు నీవు సిద్ధమాని రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్ చేశారు. పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారం సభలో చర్చకు రాకుండా, హౌస్కమిటీ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే బీఆర్ఎస్ సభ్యులపై సస్పెండ్ చేశారని చెప్పారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలను, నిన్ను మించిన నాయకులను మట్టికరింపించి తెలంగాణ సాధించిన బీఆర్ఎస్ కు కాంగ్రెస్ పాలకుల అవినీతి అక్రమాలను చీల్చిచెండాడేందుకు ఎక్కువ సమయం పట్టదని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ పాడికౌశిక్ రెడ్డిపై ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయడం కాదు నిండుసభలో రేవంత్ రెడ్డిబడవ అనే పదం వాడినందుకు ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని డిమాండ్ చేశారు.

### సిట్టింగ్ జడ్జీతో నేను విచారణకైనా రెడీ...

నా కుంటుంబ సభ్యులు బావమరిది. నాతమ్ముడిపై రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై విచారణకు నేను సిద్ధంగా ఉన్నా, నీతమ్ముళ్లు, బావలు, కుటుంబసభ్యులపై వస్తున్న ఆరోపణలపై నీవు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం అవుతావా అని రేవంత్రెడ్డికి హరీష్ రావు సవాల్ విసిరారు. నీకుటుంబసభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా ఎదిగి రాష్ట్ర సంపదను దోచుకుంటున్న వ్యవహారం ప్రజలకు తెలిసిపోయిందని హెచ్చరించారు. నీచెంచా గాళ్ళతో నన్ను తిట్టించడం కాదు దమ్ముంటే విచారణకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్పై హౌ స్ కమిటీకి డిమాండ్ చేస్తే, దళితులపై సీఎం రేవంత్ రెడ్డి రాజకీయం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతిని కౌశిక్ రెడ్డి గట్టిగా ప్రశ్నిస్తుండటంతోనే కౌశిక్ రెడ్డిపై ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం దాడి చేస్తున్నదని ఆరోపించారు.

### దళితులపై రేవంత్ రెడ్డిది కపట ప్రేమ

దళితులపై ప్రేమ ఉన్నది బీఆర్ఎస్ పార్టీ మ్రమేనని హరీష్ రావు చెప్పారు. కేసీఆర్ కు దళిత గిరిజనుల గురించి ఆలోచించి దళిత బంధు పథకం తెచ్చారని గుర్తుచేశారు. ఒక్క ఏడాదికి కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం రూ.1395 కోట్లు కేటాయిస్తే గత డిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఏడాదికి దళితుల సంక్షేమం కోసం రూ.7,365 కోట్లు ఖర్చు చేసినట్లు అంకెలతో వివరించారు. కాంగ్రెస్ కు దళితుల పై ప్రేమ మాటల్లో ఉంటే, మాకు చేతల్లో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలో ఎస్ సీ కార్పొరేషన్ కు రూ.3,267 కోట్లు కేటాయించి 28 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. దళితులపై రేవంత్ రెడ్డిది కపట ప్రేమ, మొసలి కన్నీరని విమర్శించారు, పార్లమెంట్లో జాయింట్ హౌస్ కమిటీ వెయ్యాలని అనేక సార్లు పార్లమెంట్ లో రాహుల్ గాంధీ మాట్లాడారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ మాట్లాడితే తప్పు లేదుగానీ, మేము హౌస్ కమిటీ డిమాండ్ చేస్తే తప్పేంటని హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. భూముల సెటిల్ మెంట్లో రేవంత్ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మధ్య వాటా బంధాలు ఉన్నాయి.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హౌస్ కమిటీ వేసే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారు. సెటిల్ మెంట్ అయితే క్లియర్ చేస్తున్నారు. లేకపోతే బెదిరిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కుంభకోణం ఆధారాలతో తొందరలోనే బయట పెట్టనున్నట్లు హెచ్చరించారు.

# మంత్రులకేనా నిధులు.. ఎమ్మెల్యేలకు ఇవ్వరా?

**అందర్నీ సమదృష్టితో చూడాలి.**

**ప్రభుత్వం అంటే మంత్రులు, ముఖ్యమంత్రే కాదు**

**శాసనసభలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు**



**హైదరాబాద్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి శాసనసభ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం శాసనసభలో పద్దులపై ఆయన మాట్లాడుతూ స్వపక్షంపైనే తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వం అంటే మంత్రులు, ముఖ్యమంత్రే కాదని, ఎమ్మెల్యేలు అంతా కలిస్తేనే ప్రభుత్వం అని చెప్పారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడంలేదని ఆరోపించారు. మంత్రుల నియోజకవర్గాలకే నిధులు వస్తున్నాయని, ప్రభుత్వం అంటే వారే కాదని ఆక్షేపించిన ఆయన నిధుల కోసం సీఎం, మంత్రుల చుట్టూ తిరగాలా అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రభుత్వం ఏం చేసినా ఖమ్మం జిల్లాకే వెళ్తున్నాయన్న టాక్ ఉందని అన్నారు. సీఎం తన సొంత నియోజకవర్గం కొడంగల్ను అభివృద్ధి చేసుకున్నట్లు తన నియోజకవర్గం మునుగోడును అభివృద్ధి చేసుకోవాలని తనకు ఉండదా అని నిలదీశారు. మధిర, హుజూర్నగర్ నియోజకవర్గాలకే లిస్టులను తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు ఓటేసిన ప్రజలకు న్యాయం చేయకపోతే నేను ఈ పదవిలో ఉండటానికి అనర్హుడిని, రెండున్నరేళ్లుగా మనోవేదనతో రగిలిపోతున్నా. ఇప్పుడు అవకాశం వచ్చింది. మాట్లాడుతున్నా. ప్రాంతాలు, నియోజకవర్గాలపై వివక్ష చూపొద్దు అని ఆయన హితవు పలికారు. నాకు ఓటేసిన ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత నాకు లేదా అని ప్రశ్నించారు. హుజూర్నగర్లో ఎకరానికో లిఫ్ట్ ఇస్తున్నార న్నారు. నేను ప్రలోభాలకు లొంగే వ్యక్తినా..? ఎవరికైనా భయపడ తానా...? నేను ఎవరికి లొంగను... దేనికీ భయపడను... నేను నా ప్రాంతం కోసం మాట్లాడకుంటే అన్యాయం చేసినట్లే.. ఈ పదవిలో ఉండి కూడా అనవసరమే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. వివక్ష బాధాకరం..అన్ని నియోజకవర్గాలపై సమ దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. విద్యా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు జరగాలన్నారు. ప్రాథ మిక, ఆపై స్థాయిల్లో ఒకే చోటకు తెచ్చి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకొచ్చి నియోజకవర్గానికి ఒకటి అంటున్నారని, ఇది మండలాని కొకటి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకంటే ప్రైవేటుకే మొగ్గు చూపుతున్నారని అన్నారు. న్నారు. 68 లక్షల మంది విద్యార్థులు రాష్ట్రంలో ఉండగా, 43 లక్షల మంది ప్రైవేట్ పాఠశాల్లో చదువుతున్నారని, ప్రభుత్వానికి విద్యా వ్యవస్థపై ముందు చూపు కొరవడిందని ఆరోపించారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల్లో వసతుల లేమి నెలకొందని దుయ్య బట్టారు. విద్యపై ప్ర భుత్వం ఫోకస్ పెంచాలని సూచించారు. కేజీవీబీఎస్ కు చెందిన తన నియోజకవర్గంలో ఒక పాఠశాలలో 360 మంది విద్యార్థినులు ఉండగా, వారికి 8 బాత్రూంలు మాత్రమే ఉన్నాయని, మూడు గంటలకుపైగా వేచిచూడాల్సి వస్తోందని చెబుతూ వారి కళ్లల్లో నీళ్లను చూశానని, అందుకే రూ. 2.5 కోట్లను వెచ్చించి తమ అమ్మపేరుతో ఉన్న స్వచ్ఛంద సంస్థలో బాత్రూంలు కట్టించి ఇచ్చామన్నారు. 15 రకాల సమస్యలను గుర్తించి నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. అయినా పట్టించుకున్న నాథుడు లేడని, పాఠశాలల్లో పర్యవేక్షణ కొరవడిందని ఆరోపించారు. హాస్టల్స్లోనూ దారుణ పరిస్థితులు న్నాయని విమర్శించారు. విద్యార్థుల పోషకాహారం, చదువులపై ప్రాధాన్యతనివ్వాలని, కానీ ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించడం లేదని దుయ్యబట్టారు. గత, తాజా ప్రభుత్వాల తీరుపై ఆయన నిప్పులు చెరిగారు. దేశంలోని 20 రాష్ట్రాల్లో విద్యకు అత్యంత తక్కువగా కేవలం 8.2 శాతం నిధులను కేటాయించి తెలంగాణ ప్రభుత్వం అట్టడుగున నిలిచిందని వాపోయారు. ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటే పేదలు కూడా జంకుతున్నారని, అప్పులు చేసైనా ప్రైవేటు వెళుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గత ప్రభుత్వం పేదల కష్టాలు తీర్చలేదని ధ్వజమెత్తారు. రూ. 1,87,000 కోట్లను ఇరిగేషన్ రంగంలో వెచ్చించిన గత ప్రభుత్వం గొప్పలకు పోయి కూలిపోయిన కాళేశ్వరం మూడేళ్లలో కట్టిందని, కానీ నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు గత పదేళ్లక్రితం ప్రారంభైనా వీటికి నిధులను కేటాయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కుర్చీ వేసుకొని కూర్చొని రెండేళ్లలో పూర్తి చేయిస్తానని చెప్పిన అప్పటి సీఎం కేసీఆర్ డిండి లిఫ్టుకు అన్యాయం చేశారన్నారు. ఎటువంటి భూసేకరణ చేయకుండా, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించకుండా బలవంతంగా రూ. 5వేల కోట్లతో డిండి రిజర్వాయర్లు పూర్తి చేశారని, హెడ్ వర్క్స్ ఎక్కడ అనేది గుర్తించకుండా పనులు చేశారని ఆరోపించారు. నీళ్లు ఎక్కడినుంచి తెస్తామని గుర్తించకుండానే ఈ రిజర్వాయర్లు కట్టి ద్రోహం చేశారన్నారు. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం తోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభం దిశగా పయణించిందన్నారు. గత ప్రభుత్వ అప్పులు తీరుస్తూ వడ్డీలు కడుతూ సంక్షేమం గాడిలో పెట్టేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కాళేశ్వరం రూ. లక్షకోట్లతో 3ఏళ్లలో పూర్తిచేసిన గత ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డిని పదేళ్లయినా పూర్తి చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో, అత్యుత్తమ నిర్ణయాలతో ముందుకు సాగుతోందన్నారు. ఈ ప్రభుత్వ నిర్ణయాలు 1000 రెట్లు మంచివేనని, ఉదయ సముద్రం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హ్యాం రోడ్లలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్లతో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# మీ హౌస్ కమిటీలు ఏమయ్యాయి?

**నిర్వీర్యం చేసి వదిలారు**

**ఏ అంశం మీద విచారణ చేపట్టకుండా కమిటీలను అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు**

**మీ తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం**

**అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్ :** మీ హయాంలో హౌస్ కమిటీలు నిర్వీర్యమయ్యాయని ప్రతిపక్ష బీఆర్ ఎస్పై అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ అంశంపై కూడా విచారణ చేపట్టకుండా, కమిటీలను అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సభలో ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ అర్థరహితమని వ్యాఖ్యా నించారు. ప్రభుత్వం సభ ముందుంచిన పద్దులపై చర్చను అడ్డుకుంటూ.. సభ్యులు వ్యవహ రిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, ప్రజల అవసరాలు తీర్చేందుకు తగిన నిర్ణయాలు తీసుకో వాల్సిన ఈ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాద్ధాంతం చేయడం సరైనది కాదు. 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా మేము ఈ సభలో ఉన్నాం. ఆ సమయంలో బడ్జెట్ సమావేశాల్లో ఎప్పుడూ బడ్జెట్ కాపీలను చింపి చెవిలో పెట్టుకుని వెళ్లడం కానీ, డిమాండ్లపై చర్చ జరిగినప్పుడు అల్లరి చేయడం కానీ జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల కోసం ఈ ప్రభుత్వం మానవీయ కోణంలో ఒక బిల్లు ప్రవేశపెట్టి చర్చకు పెట్టింది. అయితే ఆ చర్చజరగనీయకుండా, స భా సంప్రదాయాలు, పార్లమెంటరీ భాష, సభ నిబం ధనలు తెలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చప్పట్లు కొట్టడం, నినాదాలు చేయడం సరైనది కాదు" అని భట్టి అన్నారు. "ముందస్తు నోటీసు ఇవ్వకుండా సభలో మంత్రి పేరును వెల్లడించకూడదు. అయినప్పటికీ ఆ పేరును బయటపెట్టడం జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు మంత్రిపై లేవనెత్తిన అంశాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. 2014 నుంచి 2026 మార్చి 28 వరకు మైనింగ్ రంగంలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై సిబీసీఐడీతో విచారణ జరిపిస్తానని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతించాలి. కానీ కావాలనే సభను నడవనీ యకుండా రాద్ధాంతం చేయడం తగదు. బీఆర్ఎస్ హయాంలో మూడు హౌస్ కమిటీలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా ఏమి సాధించారు? ఆ హౌస్ కమిటీలలో సభ్యుడిగా ఉన్న నేను సమావేశాలు నిర్వహించాలని కోరినప్పటికీ ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు. హౌస్ కమిటీలను అడ్డంగా పెట్టుకుని " ఆరోపణలు ఎదుర్కొన్న ఎమ్మెల్యేలను బ్లాక్మెయిల్ చేసి బీఆర్ఎస్లో చేర్చుకోవడం తప్ప ఒక్క కమిటీ నివేదికను కూడా బయట పెట్టలేదు" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. "బడ్జెట్ సమావేశాలు సజావుగా జరగకుండా కుట్ర పూరిత కార్యక్రమాలకు తెరలేపి ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేయడం బీఆర్ఎస్ కు తగదు. బీజేపీ శాసనసభ్యులు ఈ విషయంలో సలహాలు, సూచనలు ఇస్తామని అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరపాలని కోరుతూ ఎనిమిది నెలలు అవు తున్నప్పటికీ వారు ఏమి చేస్తున్నారు? బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి. సభ సజావుగా నడవకూడదు, ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన వెల్ఫేర్ పథకాలపై చర్చ జరగకూడదు, విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బ్రేక్ఫాస్ట్ పథకంపై చర్చ జరగకూడదు. మాకు (బీఆర్ఎస్కు) తప్ప ఎవరికి మేలు జరగకూడదనే ఆలోచనతోనే బీఆర్ఎస్ సభ్యు లు సభకు వచ్చినట్టుగా కనిపిస్తోంది. ధరణి ద్వారా జరిగిన భూ అక్రమాలు, బాలానగర్లో అక్రమ పద్ధతిలో జరిగిన భూ బదిలీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హౌస్ కమిటీ వేయాలని చేసిన ప్రకటనను నేను స్వాగతిస్తున్నాను. బీఆర్ఎస్ శాసనసభ్యులకు హౌస్ కమిటీపై పూర్తి విశ్వాసం ఉంటే సీఎం ప్రకటిం చిన హౌస్ కమిటీకి అంగీకరించాలని వారికి సవాల్ చేస్తున్నా" అని భట్టివిక్రమార్క పేర్కొన్నారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 30 మార్చి 2026


# అమెరికాలో నో కింగ్స్

## దేశవ్యాప్తంగా ఉవ్వెత్తున నిరసనలు.. ఆందోళనలు




**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అమెరికన్లు గళమెత్తారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పౌరులు ఆందోళనబాట పట్టారు. 50 రాష్ట్రాల్లో నో కింగ్స్ పేరిట ఈ నిరసనలు చేపట్టారు. పెద్ద పెద్ద పట్టణాల నుంచి చిన్న చిన్న గ్రామాల వరకు ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. ట్రంప్ 2.0లో ఇవి మూడవదశ ఆందోళన కార్యక్రమాలు. గతేడాది జులై, ఆగస్టులోనూ ఈ తరహా నిరసన ప్రదర్శనలు జరిగాయి. అయితే, ఈసారి ఊహించని రీతిలో దేశమంతటా ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. దాదాపు 80 లక్షల మంది పౌరులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. నో కింగ్స్ ప్లకార్డులతో, నినాదాలతో భారీ ర్యాలీలు నిర్వహించారు. అమెరికా అంతటా 3000-3300 వరకు నిరసన ఈవెంట్లు జరిగాయి. అటు ఐరోపా దేశాల్లోనూ ప్రజలు ట్రంప్ నకు వ్యతిరేకంగా గళం వినిపించారు. వలసదారులపై ట్రంప్ నిరంకుశ విధా నాలను నిరసించారు. ఇరాన్పై యుద్ధం వెంటనే ఆపాలం టూ అమెరికన్లు గళమెత్తారు. మిన్నెసోటా రాష్ట్రంలోని సెయింట్ పాల్ నగరంలో ఉన్న క్యాపిటల్ లాన్ వేదికగా పెద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రముఖ అమెరికన్ గాయకుడు, గీత రచయిత, సంగీతకారుడు బ్రూస్ స్ప్రింగ్ స్టీన్ ప్రదర్శన ఇచ్చారు. అమెరికా కస్టమ్స్ అండ్ ఇమిగ్రేషన్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) ఏజెంట్ల దాడిలో చనిపోయిన అమెరికన్లు రెనీ గుడ్, అలెక్స్ ప్రెట్టీలను స్మరించుకుంటూ తాను రాసిన స్ట్రీట్స్ ఆఫ్ 'మిన్నెపోలిస్' పాటను ఆయన పాడారు. ఈసందర్భంగా బ్రూస్ స్ప్రింగ్ట న్ మాట్లాడుతూ, అమెరికాలోని వలసదా రుల పరిరక్షణ కోసం ఈ ర్యాలీని నిర్వహించడాన్ని కొనియాడారు. ఐసీఈ ఏజెంట్ల పాశవిక దాడులకు వ్యతిరే కంగా ప్రజలు గళం విప్పడాన్ని ఆయన ప్రశంసించారు.

### ప్రముఖుల సంఘీభావం

మిన్నెసోటాలోని క్యాపిటల్ లాన్లో జరిగిన ర్యాలీలో ఒక స్క్రీన్పై నటుడు రాబర్ట్ డీనిరో వీడియో సందేశాన్నిప్లే చేశారు. తనకు ప్రతిరోజూ ఉదయాన్నే ట్రంప్ విధానాలను చూసి బాధ కలుగుతుందని, అయితే శనివారం మాత్రం లక్షలాది మంది నిరసనకారులను చూసి సంతోషం కలిగిం దన్నారు. ఐసీఈ ఏజెంట్లను పట్టణం నుంచి తరిమేసినం దుకు మిన్నెసోటా ప్రజలను ఆయన అభినందించారు. సింగర్ జోవాస్ బాయెజ్, నటుడు జేన్ ఫోండా, వెర్మంటు చెందిన అమెరికా సెనెటర్ బెర్నీ పాండర్స్, తదితర ప్రముఖులు ఈ ర్యాలీకి సంఘీభావాన్ని ప్రకటించారు. నిరసనల్లో 80 లక్షల మంది నో కింగ్స్ ర్యాలీలలో అమెరికావ్యాప్తంగా దాదాపు 80 లక్షల మంది పాల్గొన్నారని నిర్వాహక వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే దీనిపై కచ్చితమైన సమాచారమేదీ లేదు. ఈసారి అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాల్లో ట్రంప్ పాలనా విధానాలకు వ్యతిరేకంగా 3300 కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. 2025 అక్టోబరులో అమెరికాలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల కంటే ఈ సంఖ్య 500శాతం ఎక్కువ. కాగా, నోకింగ్స్ నినాదంతో ర్యాలీలు చేస్తున్న వాళ్లందరికీ వామపక్ష నెట్వర్క్ నుంచి ఫండింగ్ లభిస్తోంది. వాళ్లకు నిజమైన ప్రజా మద్దతు అనేది లేదు. కొంతమంది న్యూస్ రిపోర్టర్లకు డబ్బులిచ్చి మరీ ఈ కార్యక్రమాలను కవర్ చేయిస్తున్నారని అమెరికా వైట్ హౌస్ అధికార ప్రతినిధి అబీగెయిల్ జాక్సన్ ప్రకట నలో ఆరోపించారు. అమెరికాను ద్వేషించే వాళ్లంతా నో కింగ్స్ ర్యాలీలలో పాల్గొంటున్నారు. వాళ్లంతా తీవ్రవా మపక్ష వాదులు. ఆ నిరసనకారులు అత్యంత హింసాత్మ క. వికత కల్పనలతో మాట్లాడుతారు అని నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ అధికార ప్రతినిధి మౌరీన్ ఓ టూలీ ఆరోపించారు.

### యూరప్ లోనూ నిరసనలు

ఇటలీ రాజధాని రోమ్లో వేలాది మంది నో కింగ్స్ ర్యాలీ నిర్వహించారు. నిరసనకారులు దేశ ప్రధానమంత్రి జార్జి యా మెలోనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ న్యాయ వ్యవస్థలో సంపూర్ణ సంస్కరణల కోసం ఇటీవలే మెలోని ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను వారు తప్పుపట్టారు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఆపాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. బ్రిటన్ రాజధా ని లండన్లోనూ పెద్దసంఖ్యలో ప్రజలతో నో కింగ్స్ ర్యాలీ లు జరిగాయి. దేశంలో జాతి వివక్షను, అతివాద భావజా లాన్ని ఆపాలంటూ ప్రజలు నినదించారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్లోని బ్యాస్టిల్ కోట వద్ద వందలాది మంది నిరసన తెలిపారు. ట్రంప్ యుద్ధోన్మాదంతో ప్రపంచాన్ని సంక్షోభం లోకి నెడుతున్నారని నిరసనకారులు ఆరోపించారు.

# ఐనా ట్రంప్.. అదే పంతం!

## భూతల యుద్ధానికి సన్నాహాలు

హార్ముజ్ సమీపంలో దాడులు చేయడం, ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం, ఇరాన్లో వారాల తరబడి భూతల యుద్ధం కొనసాగించడం కోసం అమెరికా సన్నద్ధమవు తోంది. ఈ ఈ ప్రణాళికలలో దేనికైనా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలుపుతారా లేదా అనేది అనిశ్చితంగానే ఉందని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం ఐదవ వారంలోకి ప్రవేశించడంతో థార్గ్ ద్వీపం, హార్ముజ్ జలసంధి సమీపంలోని తీర ప్రాంతాలపై దాడులతో సహా ఇరాన్లో వారాల తరబడి భూతల యుద్ధానికి పెంటగాన్ సన్నద్ధమవుతోందని వాషింగ్టన్ పోస్ట్ శనివారం ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ ప్రణాళికలలో ప్రత్యేక కార్యకలాపాల దళాలు. దళాలు. సాధారణ పదాతి దళాల దాడులు ఉండొచ్చని పేర్కొంది. ఇరాన్కు చెందిన అతిపెద్ద చమురు టర్మినలు కేంద్రమైన భార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం, వాణిజ్య, సైనిక నౌకలను లక్ష్యంగా చేసుకోగల ఆయుధాలను కనుగొని నాశనం చేయడం కోసం హార్ముజ్ జలసంధి సమీపంలోని ఇతర తీర ప్రాంతాలపై దాడులు చేయడం గురించి ట్రంప్ ప్రభుత్వం చర్చిస్తోందని ఆ కథనం తెలిపింది. పరిశీలనలో ఉన్న లక్ష్యాలను పూర్తి చేయడానికి బహుశా వారాలు పట్టవచ్చని పెంటగాన్ అధికారి ఒకరు తెలిపారు. అమెరికా సైనిక ప్రణాళికలు చాలా విస్తృతమైనవని, మాజీ సీనియర్ రక్షణ అధికారి ఒకరు వివరించారు. ఇది ఆఖరి నిమిషంలో చేస్తున్న ప్రణాళిక కాదని ఆయన తెలిపారు. ఇరాన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడం, ఇస్లామిక్ రిపబ్లిక్ పాలనను ఇబ్బందికి గురి చేస్తుందని, భవిష్యత్ చర్చలలో విలువైన బేరసారాల సాధనాలను అందజేస్తుందని ఆ అధికారి వివరించారు. అయితే భూభాగాన్ని ఆక్రమించుక ఎన్న అమెరికా బలగాలను రక్షించడమే అతిపెద్ద సవాలు అని పేర్కొన్నారు. ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం కష్టం కాదు, సైనికులు అక్కడికి చేరుకున్న తరువాత వారిని రక్షించడమే కష్టం అని ఆ అధికారి వివరించారు.

# ఏ కష్టమొచ్చినా కలిసికట్టుగా ఎదుర్కొందాం

**సవాళ్లను అధిగమించేందుకు పౌరులంతా ఏకం కావాలి**

**వదంతులకు దూరంగా ఉండండి**

**అవి దేశానికి పెద్ద హాని కలిగిస్తాయి**

**పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా అప్రమత్తత అవసరం**

**ఈ పరిస్థితిని రాజకీయాలకు వాడుకోవద్దు**

**కోవిడ్ను ఎదుర్కొన్నట్టే ఈ సంక్షోభాన్ని కూడా అధిగమిద్దాం**

**మన్ కీ బాత్ లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో యుద్ధ ఘ-ర్షణ పరిస్థితులు నెలకొన్నాయని, ఏ కష్టమొచ్చినా కలిసికట్టుగా ఎదురుకుందామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కోవిడ్ కారణంగా యావత్ ప్రపంచం చాలా కాలంపాటు అనేక సమస్యలను ఎదుర్కొన్న విషయం మనందరికీ గుర్తుంది.. ఆ సం క్షోభాన్ని అధిగమించిన తర్వాత, ప్రపంచం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అందరూ ఆశించారు.. అయితే, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు మనం ఈ సంక్షోభం నుండి మరోసారి ఐక్యంగా బయటపడాల్సి ఉందని ప్రధానమంత్రి అన్నారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆల్ ఇండియా రేడియో మనీ కీ బాత్ కార్యక్రమం 132వ ఎపిసోడ్లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం యుద్ధంలో ఉన్న ప్రాంతం మన ఇంధన అవసరాలకు కేంద్ర బిందువని ప్రధాని పేర్కొన్నారు. ఇది పెట్రోల్, డీజిల్ విషయంలో ప్రపంచ సంక్షోభానికి దారితీస్తున్నదన్నారు. మన దౌత్య సంబంధాలు, వివిధ దేశాల నుండి మనకు లభించే మద్దతు, గత దశాబ్ద కాలంలో మనం నిర్మించుకున్న బలాలు ఈ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు మనదేశానికి దోహదపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం నిస్సందే హంగా సవాల్ తో కూడిన సమయం అని, ఈసవాళ్ను అధిగమించడానికి పౌరులంతా ఏకం కావాలనిమోడీ మరోసారి పిలుపునిచ్చారు.

### వదంతులను నమ్మి మోసపోవద్దు..

ఈ అంశాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారని, వారు తమ పద్ధతి మానుకోవాలని మోడీ సూచించారు. ఇది 140 కోట్ల మంది పౌరుల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని, ఇందులో స్వార్థ రాజకీయాలకు తావులేదని ఆయన ఉద్ఘాటించారు. వదంతులు వ్యాపింపజేస్తున్న వారు దేశానికి పెద్ద హాని కలిగిస్తున్నారన్నారు. ఈ సమయంలో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వదంతులను నమ్మి మోసపోవద్దని ప్రధాని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సమాచారాన్ని విశ్వసించి, దాని ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. 140 కోట్ల మంది పౌరుల బలంతో గత సంక్షోభాలను ఎలాగైతే అధిగమించామో? అలాగే ఈసారి కూడా మనమందరం కలిసి ఈ క్లిష్ట పరిస్థితి నుంచి విజయం సాధిస్తామని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

### టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయం..

టీ-20 ప్రపంచకప్లో భారత్ చారిత్రాత్మక విజయం సాధించిందని ప్రధాని మోడీ అన్నారు. మార్చి నెల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులకు ఉత్సాహం, ఆనందంతో నిండిపోయిందన్నారు. టీ-20 ప్రపంచకప్ లో భారత్ చరిత్రాత్మక విజయం సాధించిన వేళ దేశవ్యాప్తంగా ఆనందోత్సా హాలు వెల్లువెత్తాయన్నారు. భారత జట్టు సాధించిన ఈ అద్భుతమైన విజయానికి మనమందరం గర్వపడ్డామన్నారు. యూపీకి చెందిన ప్రతిభావంతుడైన అథ్లెట్ గుల్వీర్ సింగ్, కొన్ని వారాల క్రితం న్యూయార్క్ సిటీ హాఫ్ మారథాన్లో మూడో స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గంటలోపు హాఫ్ మారథాన్ను పూర్తి చేసిన తొలి భారతీయ అథ్లెట్గా అతను నిలిచాడని గుర్తు చేశారు.

### మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు..

కష్టపడి పనిచేసే మత్స్యకారుల జీవితాల్లో వెలుగు తీసుకుచ్చేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని తెలిపారు. ఇందుకోసం వారి కోసం అనేక విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రధానంగా ఓడరేవుల అభివృద్ధి, మత్స్యకారులకు బీమా వంటి అనేక కార్యక్రమాలు వారికి ఎంతగానో సహాయపడుతున్నాయని తెలిపారు. నీటి సంక్షోభాన్ని పరిష్క రించడానికి ప్రతి గ్రామంలోనూ సామూహిక స్థాయిలో ప్రయ త్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. పాత చెరువులను శుభ్రం చేయడం తో పాటు, వర్షపు నీటిని సంరక్షించడానికి కూడా ప్రయత్నాలు జరుగుతు న్నాయి. అమృత్ సరోవర్ అభియాన్ కింద దేశవ్యాప్తం గా దాదాపు 70వేల అమృత్ సరోవర్లను నిర్మించారని ప్రధాని మోడీ తెలిపారు.

### ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి...

ఫిట్నెస్, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ప్రధాని మోడీ దేశపౌరులను కోరారు. ఇంటర్నేషనల్ యోగా దినోత్సవానికి 100 రోజుల కన్నా తక్కువ సమయం ఉందని, యోగాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని, పేర్కొన్నారు. ఆఫ్రికాలోని జిబూటీలో అత్మిస్ జీ తన అరవింద్ యోగా కేంద్రం ద్వారా యోగాను ప్రోత్సహిస్తున్నారని కూడా ప్రధాని ప్రస్తావించారు. అనేక ఇతర ప్రదేశాలలో యోగా బోధిస్తూ, ఆరోగ్య అవగాహనను కూడా కల్పిస్తున్నారు. పౌరులు చక్కెర వినియోగాన్ని తగ్గించుకోవాలని, వంటనూనె వాడకాన్ని 10 శాతం మేర తగ్గించుకో వాలని ప్రధాని మోడీ కోరారు. మన ఆరోగ్యానికి, ఫిట్నెస్కు ఈ చిన్న చర్యలు చాలా కీలకమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈసందర్భంగా పేర్కొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డికి షాక్

## ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని అసెంబ్లీ తీర్మానం.. సభాపతి ఆమోదం

హైదరాబాద్ : అధికార పక్షానికి చెందిన సీనియర్ సభ్యుడు కడియం శ్రీహరి పట్ల మాటలు, చేష్టలతో దు-రుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన, ప్రతిపక్ష భారాస సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డికి అసెంబ్లీ షాకిచ్చింది. ఆయన వ్యవహారంపై తేల్చేందుకు ఎథిక్స్ కమిటీకి సభసిఫారసు చేసింది. ఈ తీరును తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం ఎథిక్స్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని సభలో చేసిన సిఫార్సు తీర్మానానికి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదం తెలిపారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ ద్వారా విచారణ చేపట్టి, ఆ నివేదిక ఆధారాంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అదే సమయంలో సభలో జరిగిన వ్యవహారాన్ని సభా నాయకుడిగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణించారు. ఇలాగైతే కఠిన చర్యలు తప్పవంటూ భారాస సభ్యులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆది వారం బడ్జెట్ పద్దులపై చర్చను అడ్డుకుంటూ.. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప ట్ల వ్యవహరించిన తీరు తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రచ్చకు దారితీసింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరును కేటీఆర్, హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలంతా సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి.. చేతితో సైగ చేస్తూ గన్తో కాలుస్తానని అన్నారని సీఎం ఆరోపించారు. అతని ప్రవర్తన అంతా వీడియో కెమెరాల్లో రికార్డయిందని పేర్కొన్నారు. కౌశిక్ వ్యవహార శైలిని సమర్థిస్తే.. అసెంబ్లీలో కత్తిపోట్లు జరుగుతాయన్నారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి అనుచిత ప్రవర్తనను సుమోటోగా విచార ణకు స్వీకరించి, ఎథిక్స్ కమిటీకి సిఫార్సు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎథిక్స్ కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీఆర్ఎస్ సభ్యులు సభకు సహకరిస్తేనే సభలో ఉంచాలని, అడ్డుకునే శైలి ఉంటే.. తదుపరి స మావేశాల వరకూ సస్పెండ్ చేయాలని రేవంత్ కోరారు. దీంతో కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక కమిటీ కి సిఫార్సు చేస్తూ.. అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోనున్నారు.

### బీఆర్ఎస్ జాతి కక్ష, రాజకీయ వివక్ష ప్రదర్శిస్తోంది.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎస్సీని చేస్తానని చెప్పి కేసీఆర్ మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎస్సీలకు పరిపాలన చేతకాదు.. దొర సీఎం కావాలని కేసీఆర్ మాట మార్చారన్నారు. బీఆర్ఎస్ జాతి కక్ష, రాజకీయ వివక్ష ప్రదర్శిస్తోందని దుయ్య బట్టారు. ఎస్సీల పట్ల అంత కుల వివక్ష ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్.. హరీష్ రావు, కేటీఆర్, దయా కర్ రావులను మంత్రుల్ని చేస్తే.. తాము భట్టి విక్రమా ర్క, అడ్లూరి, వివేక్, దామోదర రాజనర్సింహ, సీతక్కలకు మంచి పదవులు ఇచ్చామన్నారు.

బీఆర్ఎస్ హయాంలో 2018 తర్వాత కొప్పుల ఈశ్వర్ కు మాత్రమే మంత్రి పదవి ఇచ్చారన్నారు. కేసీఆర్ కేబినెట్ కూర్పు చూస్తే ఎస్సీలపై ఎంత వ్యతిరేకత ఉందో కనిపిస్తుందన్నారు. భట్టివిక్రమార్కను ప్రతిపక్ష నేతను చేస్తే.. ఫిరాయింపులతో ఆ పదవి కూడా లేకుండా చేశారని వాపోయారు. ఎస్సీలపై వివక్షతప్ప కనీస మానవత్వం చూపలేదని ధ్వజమెత్తారు. ఎస్సీ స్పీకర్ స్థానంలో ఉండకూడదన్న దురుద్దేశంతోనే బిఆర్ఎస్ నేతలు పోడియం వద్ద నిరసన చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరును కేటీఆర్, హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలంతా సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి.. చేతితోసైగ చేస్తూ గన్తో కాలుస్తానని అన్నారని సీఎం ఆరోపిం చారు. అతని ప్రవర్తన అంతా వీడియో కెమెరాల్లో రికార్డయిందని పేర్కొన్నారు. కౌశిక్ వ్యవహారశైలిని స మర్థిస్తే.. అసెంబ్లీలో కత్తిపోట్లు జరుగుతాయన్నారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి అనుచిత ప్రవర్తనను సుమో టోగా విచారణకు స్వీకరించి, ఎథిక్స్ కమిటీకి సిఫార్సు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎథిక్స్ కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞపి చేశారు. అలాగే బీఆర్ఎస్ సభ్యులు సభకు సహ కరిస్తేనే సభలో ఉంచాలని, అడ్డుకునే శైలి ఉంటే.. తదుపరి సమావేశాల వరకూ సస్పెండ్ చేయాలని కోరారు. దీంతో కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీ కి సిఫార్సు చేస్తూ.. అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోనున్నారు.

# క్షమించండి నాడు న్యాయం చేయలేకపోయా

**ప్రభుత్వం ఏజెన్సీలకు కొమ్ముకాస్తూ 5 లక్షల మందికి అన్యాయం చేస్తోంది**

**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నాలో కల్వకుంట్ల కవిత**

**కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆశించిన స్థాయి-ంలో న్యాయం చేయలేకపోయానని, ఆనాటి పాపంలో తనకూ భాగం ఉందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే అసలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే పదాలే ఉండవని మనమందరం కలలు కన్నప్పటికీ దురదృష్టవశాత్తూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆ వ్యవస్థ కొనసాగడమే గాకుండా, పర్మినెంట్ ఉద్యోగాలను సైతంఔట్ సోర్సింగ్గా మార్చేశారని తెలిపారు. ఆది వారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్దఔట్ సోర్సింగ్ ఉద్యో గుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి కవిత హాజరై, ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించి మాట్లా డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు విద్యుత్ ఆర్టిజన్లకు, మరికొందరు కాంట్రాక్ట్ ఉద్యోగులకు భరోసా కల్పించ గలిగాను కానీ, అందరినీ కోలేకపోయాననీ, ఆనాడు మీకు న్యాయం చేయలేకపోయినందుకు మీ



సోదరిగా క్షమించాలని కవిత కోరారు. ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం తక్షణమే ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రెండు రోజుల సమయం ఇస్తున్నామనీ, ఈ లోగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ వీధుల్లో హాఫ్ మిలియన్ మార్చ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నాడు మిలియన్ మార్చ్ తెలంగాణ ఎలా సాధించుకున్నామో, మన హక్కుల కోసం అదే స్థాయిలో పోరాడుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 900కు పైగా ఏజెన్సీలు ఔట్ సోర్సింగ్ ఉద్యో గుల శ్రమను దోచుకుంటున్నాయని కవిత ఆరోపిం చారు. ప్రభుత్వంపై ఒక్క రూపాయి అదనపు భారం పడకుండా కార్పొరేషన్ ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నా. కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీలకే కొమ్ముకాస్తోందని మండిపడ్డారు. ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాలు మధ్యవర్తుల పాలవుతున్నా యని కవిత విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాం, హరగోపాల్ వంటి మేధావులు మౌనంగా ఉండటం సరికాదని కవిత తప్పుట్టారు. 2023 ఎన్నికలప్పుడు మేధావుల మాటలు నమ్మే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రేవంత్ రెడ్డికి మద్దతు పలికారని, కానీనేడు ఆమేధావుల మౌనం ఉద్యోగుల పాలిటశాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### మా పార్టీ వస్తే ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానమే ఉండదు...

తెలం గాణ జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరించబోతుందని, తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అసలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే విధానాన్నే రద్దు చేస్తామని కవిత ప్రకటించారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖమ్మం వెలుగుమట్ల బాధితుల కోసం నాడు చేసిన పోరాటం కంటే మిన్నగా, ఈ సమస్య పరిష్కార మయ్యే వరకు నేను అన్నం ముట్టకుండా పోరాడటానికైనా సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

# కోల్‌కతాపై ముంబై విజయం





## 2012 తర్వాత తొలి మ్యాచ్‌లో గెలుపు

## రాణించిన రోహిత్, రికెల్టన్

## రహానే, రఘువంశి పోరాటం వృథా

ముంబై : ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌ను ఓటమితో ఆరంభించే ముంబై ఇండియన్స్ ఈసారి రూటు మార్చింది. 2012 (చెన్నై సూపర్ కింగ్స్‌పై) తర్వాత ఆ జట్టు మొదటిసారి సీజన్ ఆరంభ మ్యాచ్‌ను గెలుచుకుని వరుసగా 13 ఓటముల పరంపరకు ముగింపు పలికింది. ఆదివారం వాంఖడేలో హార్దిక్ సేన.. 6 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)ను చిత్తుచేసి గెలిచి సుదీర్ఘ నిరీక్షణకు తెరదించింది. బంతితో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా ప్రత్యర్థి నిర్దేశించిన 221 పరుగుల లక్ష్యాన్ని మరో 5 బంతులుండగానే బాదేసి రికార్డు విజయాన్ని నమోదుచేసింది. ర్యాన్ రికెల్టన్ (43 బంతుల్లో 81, 4 ఫోర్లు, 8 సిక్స్‌లు), 'ముంబై చ రాజా' రోహిత్ శర్మ (38 బంతుల్లో 78, 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) వీరవిహారం చేయడంతో ఆ జట్టు 19.1 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదనను పూర్తిచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. కెప్టెన్ అజింక్యా రహానే (40 బంతుల్లో 67, 3 ఫోర్లు, 5 సిక్స్‌లు), అంగ్‌క్రిష్ రఘువంశీ (29 బంతుల్లో 51, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించడంతో నిర్ణీత ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 220 రన్స్ చేసింది.

### ఓపెనర్లే దంచారు

ఛేదించాల్సిన లక్ష్యం భారీగా ఉన్నా బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ముంబై ఓపెనర్లు ప్రత్యర్థి బౌలర్లను ఆటాడుకున్నారు. రోహిత్, సఫారీ వికెట్ కీపర్ రికెల్టన్ వీరవిహారంతో ఇన్నింగ్స్ సగానికి వచ్చేసరికి ముంబై విజయం దాదాపుగా ఖాయమైంది. 71 బంతుల్లోనే ఈ జోడీ ఏకంగా 148 రన్స్ జోడించిందంటే వారి విధ్వంసం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వైభవ్ మూడో ఓవర్లో మిడ్ వికెట్ మీదుగా రోహిత్ సిక్స్ కొట్టగా రికెల్టన్ మరో రెండు సిక్స్‌లు బాదాడు. ప్రపంచకప్‌లో మెరిసిన జింబాబ్వే పేసర్ ముజరబాని ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. వరుణ్ తొలి ఓవర్లోనే రోహిత్.. 4, 6, 4తో 15 రన్స్ రాబట్టాడు. కార్తీక్ త్యాగి ఆరో ఓవర్లో హిట్‌మ్యాన్ తన ట్రేడ్‌మార్క్ సిక్స్‌లతో ఐపీఎల్‌లో 50వ అర్ధ సెంచరీ నమోదుచేశాడు. పవర్ ప్లేలో 80/0తో నిలిచిన ముంబై ఆ తర్వాత రికెల్టన్ సిక్స్‌ల తుఫానుతో 9 ఓవర్లకే 110 రన్స్‌తో పటిష్ట స్థితిలో నిలిచింది. ధాటిగా ఆడే క్రమంలో వైభవ్ బౌలింగ్‌లో 4,6 బాదిన హిట్‌మ్యాన్.. ఐదో బంతికి అనుకుల్ అద్భుత క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వస్తూనే తనదైన స్కూప్ షాట్‌తో బౌండరీ బాదిన 'ఇంపాక్ట్ ప్లేయర్' సూర్య (16) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. రికెల్టన్ రనౌట్ అయినా విజయానికి 6 పరుగుల దూరంలో తిలక్ వర్మ (20) నిష్క్రమించినా హార్దిక్ పాండ్యా (18బి) లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### రహానే, రఘువంశీ దూకుడు

ముంబై ఆహ్వానం మేరకు మొదలు బ్యాటింగ్‌కు వచ్చిన కోల్‌కతా పవర్ ప్లేలోనే ధనాధన్ ఆటతో దుమ్మురేపింది. కెప్టెన్ రహానే, న్యూజిలాండ్ విధ్వంసకర ఆటగాడు ఫిన్ అలెన్ (17 బంతుల్లో 37, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) కోల్‌కతాకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. సిక్స్‌తో రహానే, బౌండరీతో పరుగుల వేటను ఆరంభించిన అలెన్.. అరంగేట్ర బౌలర్ ఘజన్‌ఫర్, హార్దిక్‌ను లక్ష్యంగా చేసుకుని బాదడంతో 3.5 ఓవర్లకే కేకేఆర్ స్కోరు 50 దాటింది. బుమ్రా బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన అలెన్‌ను ఆరో ఓవర్లో శార్దూల్ ఔట్ చేశాడు. అతడి స్థానంలో క్రీజులోకి వచ్చిన కామెరూన్ గ్రీన్ (18) కూడా శార్దూల్ బౌలింగ్‌లోనే రూథర్‌ఫర్డ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో కేకేఆర్ స్కోరు వేగం నెమ్మదించింది. 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తిచేసిన రహానే సైతం శార్దూల్ రెండో స్పెల్‌లో పాండ్యాకు క్యాచ్ ఇచ్చాడు. ఈ క్రమంలో వైస్ కెప్టెన్ రింకూ సింగ్ (21 బంతుల్లో 33 నాటౌట్, 4 ఫోర్లు)తో జతకలిసిన రఘువంశీ బ్యాట్‌కు పనిచెప్పాడు. ఘజన్‌ఫర్ ఓవర్లో 4,6 బాదాడు. పాండ్యా 19వ ఓవర్లో బౌండరీతో అతడి ఫిఫ్టీ పూర్తయినా మరుసటి బంతికే పెవిలియన్ చేరాడు. ఆఖరి నాలుగు ఓవర్లలో ముంబై బౌలర్లు కట్టడి చేయడంతో కోల్‌కతా 53 పరుగులు మాత్రమే చేయగల్గింది.

1 ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసినవారిలో రోహిత్ (కేకేఆర్‌పై 1,161).. కోహ్లీ (పంజాబ్‌పై 1,159) రికార్డును అధిగమించాడు.

### సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా: 20 ఓవర్లకు 220/4 (రహానే 67, రఘువంశీ 51, శార్దూల్ 3/39, పాండ్యా 1/39);

ముంబై: 19.1 ఓవర్లకు 224/4 (రికెల్టన్ 81, రోహిత్ 78, నరైన్ 1/30, త్యాగి 1/43)

## తొలి మ్యాచ్‌కు బ్రెవిస్ దూరం



గువాహటి : ఈ సీజన్‌లో ఆరో టైటిల్‌పై కన్నేసిన మాజీ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు టోర్నీ మొదలవడానికి ముందే వరుస ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. గాయం కారణంగా మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ కనీసం నెల రోజుల పాటు టోర్నీకి దూరమైన వార్తను చెన్నై అభిమానులు జీర్ణించుకోకముందే ఆ జట్టుకు మరో షాక్ తగిలింది. సోమవారం గువాహటి వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ ద్వారా టైటిల్ వేటను ఆరంభించనున్న సీఎస్‌కే.. స్టార్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ సేవలనూ కోల్పోయింది. పక్కటెముకల గాయంతో ఈ సఫారీ సంచలనం తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడని చెన్నై హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. అయితే బ్రెవిస్ గాయం తీవ్రత దృష్ట్యా అతడు రెండు లేదా మూడు మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశాలున్నాయని జట్టు వర్గాల సమాచారం.

## ప్రజ్ఞానంద బోణీ.. అనీశ్ గిరిపై విజయం



సైప్రస్ : ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద అదిరిపోయే బోణీ కొట్టాడు. ఆదివారం జరిగిన ఓపెన్ కేటగిరీ తొలి పోరులో ప్రజ్ఞానంద 1-0 తేడాతో నెదర్లాండ్స్ జీఎం అనీశ్ గిరిపై అద్భుత విజయం సాధించాడు. తన కంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న గిరిపై ప్రజ్ఞానంద తనదైన ఆధిపత్యం ప్రదర్శించాడు. గేమ్‌లో ఒక దశలో గిరి ఆధిక్యం కనబరిచినా అతను చేసిన తప్పిదాన్ని అనుకూలంగా మలుచుకున్న ప్రజ్ఞానంద విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు మహిళల కేటగిరీలో దివ్యాదేశ్‌ముఖ్..అన్నా ముజుచిక్‌తో గేమ్ డ్రా చేసుకోగా, వైశాలి రాంబాబు, బిబిసారా అసబుయేయా మధ్య గేమ్ డ్రాగా ముగిసింది.

## రన్నరప్ మనూష్-దియా జోడి

### ఫైనల్స్‌కు మనూష్, హర్మీత్ ద్వయం




వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) కంటెండర్ ట్యూనిషియా -2026 టోర్నీలో భారత మిక్స్‌డ్ డబుల్ ద్వయం మనూష్ షా, దివ్య చిటాలె రన్నరప్‌గా నిలిచింది. మిక్స్‌డ్ డబుల్ ఫైనల్స్‌లో భారత జోడీ.. 1-3 (9-11, 13-11, 10-12, 5-11)తో రుబెల్స్, మారియా (స్పెయిన్) చేతిలో ఓడిపోయింది. పురుషుల డబుల్స్‌లో మనూష్, హర్మీత్ దేశాయ్ జోడీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. రెండో సీడ్ భారత ద్వయం.. శనివారం రాత్రి ముగిసిన సెమీస్‌లో 3-2 (9-11, 5-11, 11-7, 11-5, 11-8)తో భారత్‌కే చెందిన స్నేహిత్-ఆకాశ్‌ను ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది.

## జపాన్ చాంప్ ఆంటోనెలి



సుజుక : ఫార్ములావన్ చాంపియన్‌షిప్‌లో ఇటలీ యువ రేసర్ కిమీ ఆంటోనెలి వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. ఆదివారం ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన జపాన్ గ్రాండ్ ప్రి రేసులో 19 ఏండ్ల ఆంటోనెలి టైటిల్ విజేతగా నిలిచాడు. సరిగ్గా రెండు వారాల క్రితం చైనా గ్రాండ్ ప్రి గెలిచిన ఆంటోనెలి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పోల్ పొజిషన్‌తో రేసును ప్రారంభించిన ఈ యువ సంచలనం 1:28:3:403 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచాడు. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన మెర్సిడెస్ డ్రైవర్ ఆంటోనెలి..ప్రత్యర్థులను వెనుకకు నెడుతూ రెండో టైటిల్ దక్కించుకున్నాడు. ఆస్కార్ పియాస్ట్రి(మెక్‌లారెన్), చార్లెస్ లెక్‌రెక్(ఫెరారీ) వరుసగా రెండు, మూడు స్థానాలతో పోడియం ఫినిష్ చేశారు. ఇదే రేసులో పోటీపడ్డ స్టార్ రేసర్ లూయిస్ హామిల్టన్(6), వెర్‌స్టాపెన్(8) ఘోరంగా నిరాశపరిచారు.



## సబలెంకా సన్‌షైన్ డబుల్..

### మియామి ఓపెన్ టైటిల్ కైవసం

మియామి (యూఎస్‌ఏ) : టాప్ సీడ్ అరీనా సబలెంకా ఖాతాలో మరో ఘనత. ఇటీవలే ఇండియన్ వెల్స్ గెలిచిన ఈ బెలారస్ బామ.. తాజాగా ఆదివారం ముగిసిన మియామి ఓపెన్‌లోనూ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుని 'సన్‌షైన్ డబుల్' సాధించింది. ఫైనల్‌లో సబలెంకా.. 6-2, 4-6, 6-3తో నాలుగో సీడ్ కోకో గాఫ్ (యూఎస్‌ఏ)ను చిత్తుచేసింది. టెన్నిస్‌లో గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్ తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నీల (ఇండియానా వెల్స్, మియామి ఓపెన్)ను ఒకే సీజన్‌లో గెలిచిన ప్లేయర్లకు సన్‌షైన్ డబుల్ గెలిచిన ఆటగాళ్లుగా గుర్తింపు దక్కుతుంది. 2022లో పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి ప్లేయర్ (మొత్తంగా ఐదో) క్రీడాకారిణీగా రికార్డులకెక్కింది.

# బాలయ్య మూవీలో డింపుల్? మలినేని స్ట్రాంగ్ కౌంటర్

నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో రూపొందుతున్న తాజా చిత్రం ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో వీరి కాంబోలో వచ్చిన వీర సింహారెడ్డి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో, రెండో ప్రాజెక్ట్ (చీదీఖ 111) పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ సినిమా హీరోయిన్ ఎంపికపై సోషల్ మీడియాలో ఇటీవల పెద్ద చర్చ మొదలైంది. ముఖ్యంగా డింపుల్ హయాతిని హీరోయిన్ గా తీసుకుంటున్నారనే వార్తలు కొన్ని గంటలుగా వైరల్ అవుతున్నాయి. ఆ నిర్ణయంపై కొందరు నెటిజన్లు స్పందిస్తూ, ఇది దర్శకుడి బ్యాడ్ సెలక్షన్ అంటూ విమర్శలు చేశారు. అంతేకాదు, ఆమె బదులు సీనియర్ హీరోయిన్ రవీనా టండన్ ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

దీంతో సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలకు దర్శకుడు గోపీచంద్ మలినేని తనదైన స్టైల్లో స్పందించారు. నెటిజన్ ఒకరు.. "ఇంత హైప్ ఉన్న సినిమాను ఎలా చెడగొట్టాలో మేకర్స్ ను చూసి నేర్చుకోవచ్చు" అంటూ పోస్ట్ చేయగా, దానికి కౌంటర్ గా ఆయన ఫన్నీ మీమ్ వీడియోను షేర్ చేశారు. అందులో మహేష్ బాబు చెప్పిన "మీకేమన్నా చెప్పారా ఎవరైనా.. నేను ఎవరికీ చెప్పలేదండి" అని అంటారు. అలా క్రేజీ మీమ్ ద్వారా డింపుల్ హయతిని సెలెక్ట్ చేసినట్లు వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు. దీంతో హీరోయిన్ పై వస్తున్న రూమర్లకు ఫుల్ స్టాప్ పడినట్లైంది. అయితే సినిమాలో హీరోయిన్ గా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఇప్పటికే సెలెక్ట్ చేశారు. తద్వారా సినిమాపై మరింత క్రేజ్ పెరిగిందని చెప్పాలి. అలాగే కీలక పాత్రలో సముద్రఖని నటిస్తున్నారని సమాచారం. ఆ భారీ ప్రాజెక్ట్ ను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సంగీతాన్ని తమన్ అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైన ఆ సినిమా ప్రస్తుతం హైదరాబాద్ లో వేసిన ప్రత్యేక సెట్ లో జరుగుతుందని, బాలకృష్ణ ఆ షెడ్యూల్ లో పాల్గొంటున్నారని తెలుస్తోంది. ముంబై నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా మూవీ రూపొందుతోందని వినికిడి. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో కథ నడవనుండగా, బాలకృష్ణ ఒక పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించబోతున్నారట. మాస్ ఎలివేషన్లు, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంటాయని టాక్ వినిపిస్తోంది. గోపీచంద్ మలినేని తన ప్రత్యేక మాస్ ట్రీట్మెంట్ తో, హై టెక్నికల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ముంబై వీధుల్లో బాలయ్య చేసే యాక్షన్ ఎపిసోడ్స్ థియేటర్లలో పూనకాలు తెప్పిస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఏదేమైనా ఇప్పుడు బాలకృష్ణ-మలినేని కాంబో మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయడానికి సిద్ధమవుతోందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



# ఎట్టకేలకు 'బాహుబలి-2' రికార్డ్ బ్రేక్

భారతీయ సినీ చరిత్రలో -బాహుబలి 2- నెలకొల్పిన రికార్డులు దాదాపు అజేయమని అందరూ భావించారు. ముఖ్యంగా నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం సాధించిన 20.777 మిలియన్ డాలర్ల వసూళ్ల రికార్డ్ గత తొమ్మిదేళ్లుగా చెక్కుచెదరకుండా ఉంది. అయితే తాజాగా -ధురంధర్ 2- ఆ రికార్డును అధికారికంగా బద్దలు కొట్టి సరికొత్త చరిత్రను లిఖించింది. ఈ చిత్రం ఏకంగా 21 మిలియన్ డాలర్ల మార్కును దాటి నార్త్ అమెరికాలో ఆల్-టైమ్ అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాగా అగ్రస్థానానికి చేరుకుంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం విదేశీ మార్కెట్‌లో పెను తుఫానును సృష్టించింది. కేవలం బాహుబలిని మాత్రమే కాకుండా ఇటీవలి కాలంలో భారీ వసూళ్లు సాధించిన కల్కి 2898ాాణ-18.5 మిలియన్ డాలర్లు, పఠాన్ -17.5 మిలియన్ డాలర్లు. జవాన్ 15.6 మిలియన్ డాల్లు, ===-15.3 మిలియన్ డాలర్లు, పుష్ప 2 -15.3 మిలియన్ డాలర్లతో వసూళ్లలో దిగ్గజ చిత్రాలను సైతం వెనక్కి నెట్టింది. ఈ విజయం భారతీయ సినిమా గ్లోబల్ మార్కెట్ స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లింది. -ధురంధర్ 2- విజయంలో కేవలం కలెక్షన్లు మాత్రమే కాదు.. ప్రేక్షకుల రాక కూడా కీలక పాత్ర పోషించింది. నార్త్ అమెరికాలో ఒక భారతీయ సినిమాకు ఈ స్థాయిలో జనాలు రావడం ఇదే తొలిసారి. పాజిటివ్ టాక్, అద్భుతమైన కంటెంట్ ఉండటంతో ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కట్టారు. చాలా చోట్ల హౌస్‌ఫుల్ షోలు నడుస్తుండటమే కాకుండా సినిమాను మళ్ళీ మళ్ళీ చూస్తున్న రిపీట్ ఆడియన్స్ ఉండటం విశేషం. ఈ చిత్ర ప్రభంజనం కేవలం అమెరికాకే పరిమితం కాలేదు. ఆస్ట్రేలియాలో కూడా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా ఇది రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన టాప్-15 భారతీయ చిత్రాల జాబితాలో -ధురంధర్ 2- 13వ స్థానంలో కొనసాగుతోంది. కేవలం హిందీ మార్కెట్‌లోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమాకు స్థిరమైన వసూళ్లు దక్కుతున్నాయి. విడుదలైన నాలుగు వారాల తర్వాత కూడా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద తన జోరును ఏమాత్రం తగ్గించడం లేదు. కొత్త రికార్డులను నెలకొల్పుతూ భవిష్యత్ చిత్రాలకు సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తోంది. బాహుబలి వంటి దృశ్య కావ్యం నెలకొల్పిన మైలురాయిని అధిగమించడం.. అదే సమయంలో అంతర్జాతీయ వసూళ్లలోను అదరగొట్టడం చూస్తుంటే... భారతీయ సినిమా హాలీవుడ్ కి ధీటుగా ఎదుగుతోందనే సంకేతాలు అందుతున్నాయి.





# 'పెద్ది' కోసం 'లెనిన్' విడుదల వాయిదా

అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న 'లెనిన్' సినిమా విడుదల తేదీలో మార్పు జరిగింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మే 1న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తూ.. జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని రకాల భావోద్వేగాలతో కూడిన ఒక సంపూర్ణ సినిమాటిక్ అనుభూతిని 'లెనిన్' అందిస్తుందని, అత్యుత్తమ రూపంలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్రబృందం హామీ ఇచ్చింది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



# గ్లోబల్ స్టేజ్‌పై మెరిసిన ప్రియాంక చోప్రా

## హాలీవుడ్ పాప్ స్టార్ పట్టించుకోలేదంటూ ట్రోలింగ్

ప్రపంచ వేదికలపై భారతీయులు సత్తా చాటుతుంటే గర్వపడాల్సిన సమయంలో, వారినే తక్కువ చేయాలనే ధోరణి ఎంతవరకు సమంజసం అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా. ఇటీవల మిలన్లో జరిగిన ప్రతిష్టాత్మక బల్గారీ జ్యువెలరీ ఈవెంట్‌లో ప్రియాంక తన స్టైల్, గ్రేస్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ వేడుకలో తీసిన ఒక వీడియోను ఆధారంగా చేసుకుని, హాలీవుడ్ పాప్ స్టార్ దువా లిపా ఆమెను పట్టించుకోలేదంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. ఈ ట్రోలింగ్‌పై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ విశ్వాస్ వర్మ తీవ్రంగా స్పందించారు. "ఒక భారతీయుడు విదేశాల్లో విజయాన్ని సాధిస్తే మనం ప్రోత్సహించాలి. కానీ మనవాళ్లే ప్రియాంక స్థాయిని ప్రశ్నిస్తూ విమర్శించడం బాధాకరం" అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రియాంక ఫొటోలు, వీడియోలను వాడుకుని మిలియన్ల వ్యూస్ సంపాదించే పాపరాజీ పేజీలు కూడా ఆమెను అవమానించే విధంగా పోస్టులు చేయడం "విషపూరితమైన మనస్తత్వం"కి నిదర్శనమని ఆయన విమర్శించారు. విశ్వాస్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలకు మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఈ వీడియోను ప్రియాంక చోప్రా స్వయంగా లైక్ చేయడం గమనార్హం. అలాగే ప్రముఖ నటి రవీనా టాండన్, హర్లీన్ సేథి కూడా ఈ వీడియోకు మద్దతు తెలపడం ద్వారా ట్రోలింగ్‌కు వ్యతిరేకంగా నిలిచారు.

# తెలుగు నాట్య కళలను కాపాడుకుందాం: మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, మార్చి 29: నేటి అధునిక కాలంలో తెలుగు సంస్కృతి, శాస్త్రీయ మరియు జానపద నృత్య కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ హరిహర అయ్యప్ప దేవాలయంలో కార్పొరేటర్, నృత్య కళాకారిణి చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో నాట్య శిక్షణ పొందిన విద్యార్థులకు "గజ్జ పూజ" కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నటరాజ స్వామికి జ్యోతి ప్రజ్వలన చేసి గజ్జ పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాస్త్రీయ నృత్యం నేర్చుకున్న విద్యార్థినులు తొలి ప్రదర్శనకు ముందు నటరాజ స్వామి వద్ద గజ్జ పూజ చేసి గురువు చొప్పరి జయశ్రీ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం విద్యార్థుల నాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రీయ నాట్య కళలకు నేటికీ ఎంతో ప్రాముఖ్యత ఉ ందన్నారు. లలిత కళలు తెలుగు సంస్కృతి, సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. నృత్య కళలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. చొప్పరి జయశ్రీ వంటి కళాకారులు భావితరాలకు ఈ కళలను అందించడం అభినందనీయమన్నారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి వంటి శాస్త్రీయ నృత్యాలను కాపాడుకోవాలని సూచించారు. లలిత కళలు శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, భావోద్వేగ వ్యక్తీకరణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్‌లను కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి జయశ్రీ, వేణు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపి సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రంజిత్ మోహన్, పోరెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ**



కరీంనగర్, మార్చి 29: బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్, రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, నాయకురాలు రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్‌లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్‌లకు చెందిన బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లిలోని తేజస్ డిఫెన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా, వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన సిద్ధాంతంతోనే బిజెపి పార్టీ నేడు తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి, కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు**

**హుస్నాబాద్ మండలంలో 29 మందికి చెక్కుల పంపిణీ**



హుస్నాబాద్,జనత న్యూస్:అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు పేర్కొన్నారు.ఆదివారం మండల పరిధిలోని పోతారం (ఎస్) గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంక చందు మాట్లాడుతూ.. హుస్నాబాద్ మండలంలోని మొత్తం 17 గ్రామాలకు సంబంధించి మంజూరైన రూ. 11 లక్షల 32 వేల విలువైన 29 చెక్కులను బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పోతారం (ఎస్) గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు చెక్కులు అందించారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులకు త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.ఆసుపత్రి బిల్లులను క్యాంపు కార్యాలయంలో అందజేసిన నాలుగు నుంచి ఐదు నెలల వ్యవధిలోనే ప్రభుత్వం నుంచి ఈ నిధులు మంజూరవుతున్నాయని వివరించారు. తమ కష్టకాలంలో అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 3758 కేసుల పరిష్కారం




కరీంనగర్, మార్చి 29: కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3758 కేసులను విజయవంతంగా పరిష్కరించినట్లు పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ నెల 28న శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కేసులను వేగవంతంగా పరిష్కరించినట్లు సీపీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిష్కరించిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి: ఎంవీ యాక్ట్ ఒ డీడీ కేసులు 2791, ఈ-పెట్టీ కేసులు 511, ఐపీసీ/బీఎన్ఎస్ కేసులు 427, ఎస్ఎల్ఎల్ కేసులు 29. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజల సమయం, ఖర్చు కూడా ఆదా అవుతాయని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందవచ్చని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని సీపీ తెలిపారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహుల కళ్యాణం





జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని బెజ్జంకి గుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అశేష భక్తజన సమూహం మధ్య అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి తరపున అర్చక స్వాములు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, అమ్మవారి తరపున భక్తజన సమూహం పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. కళ్యాణ మండపంలో దేవాలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ విజయ దంపతులు, మరియు గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న దంపతులు ఆశీనులు కాగా, ఆలయ ప్రధాన అర్చకులు శేషం మధుసూదనా చారి ఆధ్వర్యంలో అర్చక స్వాములు లక్ష్మీనరసింహుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో నీటి సౌకర్యం



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గల స్మశాన వాటికలో ఎవరైనా చనిపోతే, అంతిమ సంస్కరణల అనంతరం మృతుడి బంధువులు స్నానాలు ఆచరించడానికి, నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఆదివారం అదే గ్రామానికి చెందిన దాసరి పోచయ్య చనిపోయారు అతని జ్ఞాపకార్థం అతని కుమారులు రాజ మల్లయ్య, ఐలయ్య ఇద్దరు కలిసి సొంత ఖర్చులతో గ్రామస్తుల సౌకర్యార్థం పైప్ లైన్ ఏర్పాటు చేసి స్మశాన వాటికలో శాశ్వత నీటి సౌకర్యం కల్పించారు. ఇట్టి సౌకర్యాన్ని కల్పించిన మృతుడు దాసరి పోచయ్య కుమారులు ఇద్దరినీ గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్ , వార్డు సభ్యులు , గ్రామస్తులు అభినందించారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని ముత్తన్నపేట గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద 10 లక్షల రూపాయలు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు కావడంతో అట్టి పనులకు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ గుర్రాల అనురాధ బాల నరసింహారెడ్డి లు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ మచ్చ కుమార్, వార్డు సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కరీంనగర్, మార్చి 29: కరీంనగర్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ (ఎంఆర్ఎఫ్) ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ నిధులు, పనులకు ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రాజెక్టు గ్రౌండ్ రిపోర్టులపై సమీక్ష నిర్వహించారు. భూసేకరణ, అంచనా వ్యయం తదితర అంశాలపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, పర్యాటక శాఖలకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. త్వరలో మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కీలకమని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, టూరిజం శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైనా దాడిలో లేగ దూడ మృతి



చిగురుమామిడి: చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పెనుకుల శ్రీనివాస్ అనే రైతు తన పశువులను వ్యవసాయ పొలం వద్ద కట్టివేయగా, ఆదివారం ఉదయం వెళ్లి చూడగా గుర్తుతెలియని అడవి జంతువు దాడితో లేగ దూడ తీవ్ర గాయాలతో మరణించి కనిపించింది. సమాచారం తెలుసుకున్న అటవీ సెక్షన్ అధికారి శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, పంచనామ చేశారు. నష్టపోయిన రైతును ఆదుకోవాలని సర్పంచ్ అకవరం భవాని శివప్రసాద్ అధికారులను కోరారు. వీరి వెంట ఉపసర్పంచ్ విజయ లక్ష్మి, రైతు పెనుకుల శ్రీనివాస్ ఉన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమంలో 13,647 నిరక్షరాస్యుల గుర్తింపు

## 5,344 మంది పరీక్షలకు హాజరు



కరీంనగర్, మార్చి 29: కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మునిసిపాలిటీల పరిధిలో ఉల్లాస్ (ఖుూూూ) కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాలకు చెందిన మొత్తం 13,647 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడల్ట్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలకు మొత్తం 5,344 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 89 పరీక్షా కేంద్రాల్లో 221 సమాఖ్య ఆఫీస్ బేరర్స్‌ను ఇన్విజిలేటర్లుగా నియమించి పరీక్షలను సక్రమంగా నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో వాలంటరీ టీచర్లు (VT\T), కమ్యూనిటీ ఆర్గనైజర్లు (CO\T), రిసోర్స్ పర్సన్స్ (RP\T), టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు (TMC\T) మరియు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ (DMC) సమన్వయంతో పనిచేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ వీజూహీూ శ్రీమతి జి. స్వరూప రాణి పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. హౌజింగ్ బోర్డు కాలనీ, కార్ఖానగడ్డ, రామ్‌నగర్, సప్తగిరి కాలనీలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన సూచనలు అందించారు.

# కేటీఆర్--రేవంత్ కుమ్మక్కు రాజకీయాలు: బండి సంజయ్ ఆరోపణలు



హైదరాబాద్, మార్చి 29: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి ప్రభుత్వం వెళ్లడం లేదని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కేటీఆర్--కవిత మధ్య సయోధ్య కుదిర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హరీష్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని, మిగతా అంశాలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగిందని స్వయంగా సీఎం చెప్పినా, కేవలం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ వంటి అంశాలపైనే సీబీఐ విచారణకు పరిమితం కావడం వెనుక రాజకీయ కారణాలున్నాయని విమర్శించారు. పూర్తి స్థాయి విచారణ జరిగితే అసలు నిజాలు బయటపడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు నడుపుతున్నాయని, రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటేనని ఆయన ఆరోపించారు. కేటీఆర్‌పై ఉన్న ఇతర కేసులపై కూడా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి పై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకమని, బీఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు ఉండదని తెలిపారు. డీలిమిటేషన్ అంశంపై మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతాలను సమానంగా పరిగణిస్తామని చెప్పారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి అనుకూల పరిస్థితులు ఉన్నాయని, పలు రాష్ట్రాల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మీడియాపై వ్యాఖ్యలు వక్రీకరణ: పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం



కరీంనగర్, మార్చి 29: మీడియాపై తాను అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న వార్తలు వాస్తవం కాదని, అవి వక్రీకరించిన ప్రచారమని పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం స్పష్టం చేశారు. ఎవరైనా తన వ్యాఖ్యలను తప్పుగా భావించి ఉంటే క్షమాపణలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మీడియా పట్ల తనకు అత్యంత గౌరవం ఉందని, విద్యార్థి దశ నుంచి తెలంగాణ ఉద్యమం వరకు మీడియా తనకు అండగా నిలిచిందని తెలిపారు. మీడియా తనకు "కన్న తల్లి" లాంటిదని, ఎప్పటికీ మరచిపోనని అన్నారు. అయితే ఒక మీడియా ఛానల్ ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తోందని, జీవన్ రెడ్డి అంశంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజల పక్షాన నిలవాల్సిన మీడియా వ్యక్తిగత ప్రయోజనాలకు వేదిక కాకూడదని సూచించారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక అవకాశాలు పొందినప్పటికీ, పార్టీ కార్యకర్తలకు తగిన న్యాయం చేయలేదని ఆరోపించారు. తనతో పాటు పనిచేసిన బడుగు, బలహీన వర్గాల నాయకుల అభివృద్ధికి ఆయన కృషి చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, జగిత్యాల జిల్లాలో పార్టీ విజయానికి ఆయన కృషే ప్రధానమని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి పాత్ర గణనీయంగా లేదని విమర్శించారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, కొన్ని యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే తాను సహించబోనని హెచ్చరించారు. ఈ సమావేశంలో సముద్రాల అజయ్, గడ్డం నాగరాజు, సుద్దాల లక్ష్మణ్, ఆవాల లత తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ మహేందర్



హుస్నాబాద్:మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ (ఏఎస్పీ)సందబోయిన మహేందర్ ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. గతంలో హుస్నాబాద్ ఏసీపీగా పనిచేసిన ఆయన, సెలవు దినం పురస్కరించుకుని ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో మహేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది, అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. మహేందర్ రాక విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాల శ్రీనివాస్, పున్న సంపత్, ఆరె కిశోర్, కొత్తపల్లి అశోక్, దొడ్డి శ్రీనివాస్, బొమ్మగాని సతీష్, సావుల ఆదిత్య, భీమగాని చరణ్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

**యాదగిరి గుట్ట :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భక్తులు పరవశించిపోయారు. ఆదివారం సెలవు దినం కావడం.. ఏకాదశి పర్వదినం ఒకే రోజు కావడంతో యాదగిరి కొండపైకి భక్తజనం పోటెత్తింది. ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారికి నిర్వహించిన లక్ష పుష్పార్చన సేవలో భక్తులు పాల్గొని తన్మత్వం పొందారు. సుగంధ పరిమళాలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో స్వామి వారిని అర్చించారు. ఈ అద్భుత ఘట్టంలో ఆలయ ఈవో జె. భవానీశంకర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచా ర్యుల వేద మంత్రోచ్చారణల మధ్య, భక్తుల గోవింద నామస్మరణలతో గర్భాలయం ఆధ్యాత్మికత సంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు కొండపైకి క్యూ కట్టారు. దర్శనం కోసం భక్తులు గంటల



తరబడి వేచి చూడాల్సి వచ్చింది. రూ. 150 ప్రత్యేక దర్శనం కోసం గంటన్నర సమయం పట్టగా, ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులు సుమారు రెండున్నర గంటలపాటు క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. కేవలం క్యూలైన్లే కాకుండా, ప్ర సాద విక్రయశాలలు, కల్యాణకట్ట విష్ణు పుష్కరిణి, వసతి గృహాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. కొండపైన, కింద ఉన్న బస్టాండ్లు భక్తులతో నిండిపోయి ఎక్కడా ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. వివిధ రకాల కైంకర్యాలు, దర్శన టికెట్లు, ప్రసాద విక్రయాల ద్వారా కేవలం ఒక్క రోజే రూ. 41,39,620 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుక సిని ఆలయ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com